క్లుప్తంగా

జర్నలిస్టుల కల నెరవేర్చిన సీఎం

ఆత్మకూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇంటి నివేశన స్థలాలు మంజూరు చేసేందుకు జీఓ విడుదల చేయడంపై ఏపీడబ్ల్యూజే కార్యవర్గ సభ్యులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు, వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వినతి పత్రాలు ఇచ్చామని గుర్తు చేశారు. మంత్రులకు వినతి పత్రాలు అందజేయడంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విలేకర్లకు ఇళ్ల స్థలాలు మంజూరయ్యేలా కృషి చేశారన్నారు.

టపాసుల దుకాణాలకు అనుమతి తప్పనిసరి

సోమశిల: అనంతసాగరం మండలంలో టపాసుల దుకాణాలు మంజూరుకు రెవెన్యూ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తహసీల్దారు సుభాషిణి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ అనుమతులు తీసుకోకుండా టపాసుల దుకాణాలు ఏర్పాటు చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులకు తహసీల్దారు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బాల్య వివాహాలపై ఎంపీడీఓ విచారణ

సోమశిల: అనంతసాగరం మండలం కొత్తపల్లి, అగ్రహారం గ్రామాల్లో బాల్య వివాహాలపై జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీఓ ఏ మధుసూదన్‌రావు సోమవారం విచారణ చేపట్టారు. 18 ఏళ్ల లోపు వివాహాలు చేయొద్దని తల్లిదండ్రులను కోరారు. నివేదిక తయారు చేసి ఉన్నతాధికారులకు అందజేస్తామని ఆయన తెలిపారు. ఆయన వెంట అంగన్‌వాడీ కార్యకర్తలు, ఏఎన్‌ఎంలు, మహిళా పోలీస్ ఉన్నారు.

9 నుంచి 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి'

సోమశిల: ఈ నెల 9వ తేదీ నుంచి అనంతసాగరం మండలంలో 'ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి' ప్రచార కార్యక్రమాలు జరుగుతాయని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, జెడ్పీటీసీ రాపూరు వెంకటసుబ్బారెడ్డి, ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, జేసీఎస్ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి సోమవారం తెలిపారు. 9న అనంతసాగరం సచివాలయం-1, 10న అనంతసాగరం-2, 14న మినగల్లు, 15న లింగంగుంట, 16న మంచాలపల్లి, 17న దేవరాయపల్లి బిట్-1, 20న రేవూరు, 21న పాతాళపల్లి, 22న బొమ్మవరం, 23న సోమశిల సచివాలయాల పరిధిలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. నాలుగు అంశాలపై ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను అడిగి తెలుసుకుంటారని, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

పట్టాలురాని వారికి పొజిషన్ సర్టిఫికెట్ల పంపిణీ



అల్లూరు: అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని జగనన్న ఇళ్ల లేఅవుట్ (టైలర్స్ కాలనీ, దయాకర్ రెడ్డి లేఅవుట్)ల్లో కొంత మందికి పట్టాలు రాని కారణంగా వారికి పొజిషన్ సర్టిఫికెట్లను తహసీల్దార్ కె.చంద్రశేఖర్ సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు బత్తల సుధాకర్, షేక్ రసూల్, చెంతాటి కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ రేపు

ఆత్మకూరు: ఆంధ్రప్రదేశ్ విభజన చట్టం మేరకు కేంద్ర ప్రభుత్వం సహాయం అందించకపోగా ప్రజావ్యతిరేక చర్యలు చేపడుతుండడంతో విద్యార్థి, యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి బుధవారం విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చాయి. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చర్యలు విరమించుకోవాలని, వైఎస్సార్ జిల్లాలో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఆర్థిక చేయూత అందించాలని, ఈ విషయంలో కేంద్రం వైఖరి భిన్నంగా ఉందని మండిపడ్డారు. అనేక పోరాటాలు చేసి 32 మంది విద్యార్థి, యువత ప్రాణత్యాగాలతో ఏర్పడిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని మోదీ ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసేందుకు ప్రయత్నించడం దారుణమన్నారు. వీటికి నిరసనగా ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ, ఎస్‌ఎఫ్‌ఐ, పీడీఎస్‌ఓ, ఏఐడీఎస్‌ఓ, ఏఐఎస్‌ఏ, డీవైఎఫ్‌ఐ, ఏఐవైఎఫ్, తదితర విద్యార్థి యువజన సంఘాల ఐక్య కార్యాచరణ సమితి బుధవారం విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు వివరించారు.

ఫెన్సింగ్‌ను తొలగించాలి

చేజర్ల: మండలంలోని ఆదూరుపల్లి సమీపంలో చిత్తలూరు వరద కాలువను పూడ్చి ఆక్రమణదారులు ఫెన్సింగ్ వేశారని, ఆ ఫెన్సింగ్‌ను ఇరిగేషన్ శాఖ అధికారులు వెంటనే తొలగించాలని స్థానిక రైతులు కోరుతున్నారు. పొలాల అవసరాల కోసం ఒకటో రెండో ట్రాక్టర్ల మట్టి తోలితే చర్యలు తీసుకునే అధికారులు వరద కాలువను పూడ్చి ఫెన్సింగ్ వేసిన ఆక్రమణదారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని మండిపడుతున్నారు. ఆదూరుపల్లి పొలాలు, చిత్తలూరు పొలాల నుంచి ఈ వరవ కాలువ ద్వారా చిత్తలూరు చెరువుకు నీరు వస్తుందన్నారు. ఇరిగేషన్ ఏఈ సురేష్‌ను వివరణ కోరగా ఫెన్సింగ్ ఏర్పాటుపై ఆక్రమణదారులకు ఫెన్సింగ్ తొలగించాలని చెప్పానన్నారు.

సాగునీటి యజ్ఞంపై విషం



పారదర్శకంగా జరుగుతున్న కాలువ మరమ్మతు పనులు

- 25 వేల ఎకరాలకు సాగునీరందించే కాలువ పనులపై రాబందుల దుష్ప్రచారం
- టీడీపీ హయాంలో రూ.30 కోట్లకు టెండర్ ఖరారు
- పనులు చేయడం చేతకాక చేతులెత్తేసిన వైనం
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రివర్స్ టెండరింగ్‌లో 4.2 శాతం తక్కువకే ఖరారు
- రూ.30 కోట్ల లోపు పనుల్లో రూ.20 కోట్లు అవినీతంటూ నీతిమాలిన ఆరోపణలు
- పారదర్శకంగా దగదర్తి-రాచర్లపాడు కాలువ మరమ్మతులు

కావలి: కావలి నియోజకవర్గంలో సాగునీటి వసతులు తక్కువగా ఉండే దగదర్తి మండలంలో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రెండు కార్లు పంటకు సాగునీరు ఇచ్చిన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికే సాధ్యమైంది. దగదర్తికి నీటి వనరులు అందించే దగదర్తి-ముంగమూరు, దగదర్తి-రాచర్లపాడు కాలువలే కీలకం. అటువంటి కాలువలను దశాబ్దాలుగా టీడీపీ నేతలు దోపిడీకి అడ్డాగా మార్చుకున్నారు. 1996-2004 మధ్య కాలంలో ఈ రెండు కాలువల అభివృద్ధి, లైనింగ్ పనులతో పేరుతో రూ.లక్షల దోచుకున్న చరిత్ర టీడీపీ నేతలది. దగదర్తి మండలానికి పూర్తి సాగునీటి వనరు అయిన దగదర్తి- రాచర్లపాడు కాలువ అభివృద్ధి, రహదారుల అభివృద్ధిని ఇప్పుడు విమర్శలు చేస్తున్న టీడీపీ నేతలు ఎందుకు చేయలేకపోయారనే విమర్శలు వినిపిస్తున్నాయి. 2009-14 మధ్య కాంగ్రెస్, 2014-19 మధ్య టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు దగదర్తి మండలంలో పెత్తనం చెలాయించిన ప్రస్తుత కావలి టీడీపీ ఇన్‌చార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఈ పదేళ్లు ఏం చేశారని మండల ప్రజలు నిలదీస్తున్నారు.

చేతులెత్తేసిన టీడీపీ

దగదర్తి మండలంలో ప్రధానమైన సాగునీటి వనరు అయిన దగదర్తి- రాచర్లపాడు కాలువ మరమ్మతుల విషయంలో అప్పటి టీడీపీ నేతలు చేతులెత్తేసి తమ అసమర్థను చాటుకున్నారు. టీడీపీ హయాంలో అంచనాలకు మించి సుమారు రూ.30 కోట్లతో దగదర్తి-రాచర్లపాడు కాలువ మరమ్మతులకు పనులను మాలేపాటి సుబ్బానాయుడు, ఆయన పార్టీకి చెందిన బీద రవిచంద్ర కలిసి బినామీల ద్వారా కాంట్రాక్ట్ దక్కించుకున్నారు. ఆ తర్వాత పనులు చేయలేక చేతులెత్తేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఈ పనులకు రివర్స్ టెండర్లు పిలవగా 4.2 శాతం తక్కువకే పనులను కాంట్రాక్టర్లు దక్కించుకుని, పనులను పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. అయితే రూ.30 కోట్ల లోపు పనుల్లో రూ.20 కోట్లు అవినీతి జరిగిందటూ దుష్ప్రచారం చేయడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు 25 వేల ఎకరాలకు సాగునీటి అందించే ఈ కాలువ పనులను కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు యజ్ఞంగా చేస్తుంటే టీడీపీ నాయకులు రాబందుల్లా అడ్డుకుంటున్నారు. కాలువ పనులు చేసేటప్పుడు రైతులకు సాగునీరు, సాగులో ఉన్న పంటలకు ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉంటుందనే విషయాన్ని కూడా టీడీపీ నాయకులు విస్మరించి బాధ్యాతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పదేళ్ల తర్వాత అధికారం దక్కించుకున్న అప్పటి టీడీపీ ప్రభుత్వం దొరికిన కాడికి దోచుకుంది. ప్రజా ప్రయోజనాలను తాకట్టు పెట్టి ప్రతి పనిలో కమీషన్లు, దోపిడీ పర్వాన్ని యథేచ్ఛగా కొనసాగించింది. పనుల అంచనా వ్యయం కంటే అధికంగా నిధులు మంజూరు చేయించుకుని టెండర్లు ఖరారు చేయించుకున్నా.. పనులు చేపట్టడం చేతకాక చేతులెత్తేసిన అసమర్థ పాలనకు అప్పటి టీడీపీ నిదర్శనం. ప్రస్తుత ప్రభుత్వంలో అదే పనులను పారదర్శకంగా, రైతుల భవిష్యత్‌ను కల్పించే రీతిలో పనులు చేపడుతుంటే కడుపు మంటతో టీడీపీ రాబందులు దుష్ప్రచారం చేస్తున్నారు.

టీడీపీ కుట్రలకు రైతులే బుద్ధి చెబుతారు

- ఎంపీపీ ప్రసాద్‌నాయుడు



మాట్లాడుతున్న దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్ నాయుడు

దగదర్తి-రాచర్లపాడు కాలువ మరమ్మతుల పనులను అడ్డుకునేందుకు టీడీపీ నాయకులు అనేక కుట్రలు చేస్తున్నారని, వీరికి రైతులే బుద్ధి చెబుతారని దగదర్తి ఎంపీపీ తాళ్లూరి ప్రసాద్‌నాయుడు మండిపడ్డారు. కాలువ పనులను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి ఎంపీపీ సోమవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వాస్తవాలను విస్మరించి తమ ప్రభుత్వంపై టీడీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. గడిచిన నాలుగేళ్లుగా దగదర్తి మండలంలో రెండో పంట కూడా సాగు చేయడానికి నీటి వసతి కల్పించిన ప్రభుత్వం తమదన్నారు. ప్రస్తుతం కాలువ మరమ్మతుల నేపథ్యంలో ఈ సారి రెండు పంట వేసుకోకుండా నిలుపుదల చేసి కాలువ పనులు చేస్తున్నామన్నారు. మరో ప్రాంతంలో సుమారు 5,000 ఎకరాలకు సాగు నీరు అందించే విషయంలో రైతులకు ఇబ్బందులు రాకుండా మరమ్మతులు నిలిపేశామన్నారు. వాస్తవం ఇది అయితే ఈ పనులు పూర్తయితే మండలంలో టీడీపీకి పుట్టగతులు ఉండవని భయంతో పనులు జరగకుండా నిలుపుద చేయాలని టీడీపీ నాయకులు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. మండలంలో కాలువ మరమ్మతు పనులు, రోడ్ల నిర్మాణానికి చేయడానికి అవసరమైన గ్రావెల్ ను తరలిస్తుంటే టీడీపీ నాయకుడు మాలేపాటి సుబ్బానాయుడు అక్రమంగా గ్రావెల్ అంటూ విజిలెన్స్‌కు ఫిర్యాదు చేయడం సిగ్గు చేటన్నారు. రూ.30 కోట్ల లోపు పనుల్లో రూ.20 అవినీతి అంటూ దిగజారుడు ప్రచారం చేస్తుంటే రైతులు నవ్వుతున్నారన్నారు. అవినీతికి, అక్రమాలకు బ్రాండ్ అంబాసిడర్లు టీడీపీ నేతలని ప్రజలందరికీ తెలుసున్నారు.

రూ.10 వేలు మందుల అందజేత



బాధిత గిరిజన కుటుంబానికి మందులు అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు

ఆత్మకూరు: పట్టణంలోని 9వ వార్డు అనంతరాయనియేని గిరిజన కాలనీకి చెందిన కొమరగిరి శ్రీనివాసులు గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. అతనికి హార్ట్‌ప్లాంటేషన్ చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆపరేషన్ కంటే ముందుగా ఖరీదైన మందులు వాడాలని డాక్టర్లు సూచించడంతో పేద గిరిజనుడైన శ్రీనివాసులు పరిస్థితి తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ కొప్పోలు రమాదేవి, చిన్నపరెడ్డి దంపతులు ఈ విషయాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కేవీ శ్రావణ్‌కుమార్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఆయన సోమవారం రూ.10 వేల విలువైన మందులను బాధితుడు కొమరగిరి శ్రీనివాసులు బంధువులకు అందజేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ సర్దార్, పార్టీ నాయకుడు సయ్యద్ జమీర్ తదితరులు ఉన్నారు.

నేటినుంచి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

దుత్తలూరు: శ్రీరామలింగేశ్వరస్వామి సంజీవ కొండకు వెళ్లే మార్గంలో నూతనంగా నిర్మించబడిన కాశీనాయన దేవస్థాన సన్నిధిలో మంగళవారం నుంచి మూడు రోజుల పాటు నూతన విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు రామిరెడ్డి వెంకటనరసారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పూజాది కార్యక్రమాలు, మంగళహారతి అనంతరం అన్నదానం, సాయంత్రం తీర్థ ప్రసాదాల వినియోగం జరుగుతుందన్నారు. 8వ తేదీ ఉదయం గ్రామోత్సవం, మధ్యాహ్నం అన్నదానం, 9వ తేదీ శ్రీమహాగణపతి, కాశీనాయన వార్ల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు జరుగుతాయన్నారు.

స్పందన అర్జీలను తక్షణమే పరిష్కరించండి

- ఆర్డీఓ కె మధులత



ఆత్మకూరు ఆర్డీఓ కార్యాలయంలో సమస్యలపై వినతిపత్రాలు అందజేస్తున్న దృశ్యం

ఆత్మకూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్పందనలో అందిన అర్జీలను పరిశీలించి తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓ కె.మధులత రెవెన్యూ అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం జగనన్నకు చెబుదాం (స్పందన) నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు మండలాలకు చెందిన కొందరు అర్జీలు అందజేశారు. పట్టణంలో విలువైన ప్రభుత్వ స్థలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని కొందరు అర్జీలు అందజేశారు. స్పందించిన ఆర్డీఓ వెంటనే పరిశీలించి ప్రభుత్వ స్థలాలుగా రికార్డు ప్రకారం గుర్తిస్తే ఆక్రమణదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె తహసీల్దారు, రెవెన్యూ సిబ్బందిని ఆదేశించారు. భూ సర్వే వేగవంతం చేయాలని సిబ్బందికి ఆదేశాలు ఇచ్చినట్లు త్వరలోనే భూసర్వే పూర్తి చేసి నివేదికలను కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏఓ, సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు షీల్డ్, బహుమతులు



విజేత టీమ్ కెప్టెన్‌కు షీల్డ్ అందించిన అభినందిస్తున్న అతిథులు

ఆత్మకూరు: పట్టణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు సోమవారం షీల్డ్, బహుమతులు అందజేశారు. ఆదివారం రాత్రితో పోటీలు ముగిశాయి. సోమవారం మున్సిపల్ బస్టాండ్ సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద విన్నర్లు ఎస్‌వీపీ టీమ్ కెప్టెన్ టి అశోక్, రన్నర్లుగా నిలిచిన అంబేడ్కర్-11 టీమ్ కెప్టెన్ జి యేసుదాసు బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి, న్యాయవాది నందా ఓబులేసు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.కృష్ణప్రసాద్, పట్టణ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఒంటేరు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ కోడూరు రామయ్య, సీపీఎం నేత ఎం.నాగేంద్ర, బీఎస్పీ మహిళా కార్యదర్శి శాగలమూరి హజరత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన స్థలాన్ని ఆక్రమించారని ఆందోళన



ఆక్రమణకు గురైన శ్మశాన స్థలాన్ని చూపిస్తున్న గ్రామస్తులు

కొండాపురం: శ్మశాన స్థలం, చెక్‌డ్యాం, పశువుల కుంటను ఆక్రమించారని మండలంలోని చింతలదేవి వడ్డిపాళెంకు చెందిన గ్రామస్తులు సోమవారం విలేకరుల ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వడ్డిపాళెంకు చెందిన ఇర్ల కొండయ్య, ప్రభాకర్, రాంబాబు, భాస్కర్, గురవయ్య, అంజి, రాఘవులు మరి కొందరు గ్రామస్తులు కలిసి విలేకరులతో మాట్లాడారు. నంబర్లు 1061, 1062లో 40 ఏళ్లుగా ఉన్న శ్మశాన స్థలాన్ని, 22 ఏళ్ల క్రితం నాబార్డు నిధులతో ఏర్పాటు చేసిన చెక్‌డ్యాంను, ఏడేళ్ల క్రితం పశువులు నీరు తాగేందుకు ఏర్పాటు చేసిన కుంట భూమి మొత్తం 10.50 ఎకరాలను గ్రామానికి చెందిన ఒరుగంటి కొండలరావు, ఆయన భార్య అనిత ఆక్రమించుకున్నారని ఆరోపించారు. దొంగ పట్టాలు తెచ్చుకుని ఇటీవల ఆ భూములకు గట్టు వేశారని తెలిపారు. ఈ విషయంపై కొండాపురం తహసీల్దార్‌కు కూడా ఫిర్యాదు చేశామన్నారు. ఆక్రమణదారుల చెర నుంచి ప్రభుత్వం భూమిని విడిపించి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దీనిపై తహసీల్దార్ శ్రీనివాస్‌ను వివరణ కోరగా గ్రామస్తులు ఆక్రమణల విషయాన్ని తన దృష్టికి తెచ్చారని, వెంటనే గ్రామానికి వెళ్లి విచారణ నిర్వహించగా, ఆక్రమణలు వాస్తవమని తేలాయన్నారు. వారి వద్ద ఉన్న పత్రాలు కూడా నకిలీవని తేలాయన్నారు. ఈ మేరకు ఉన్నతాధికారులకు నివేదిక పంపిస్తున్నామన్నారు.

ఉపయోగకరంగా ఉపాధి పనులు



కలిగిరి: గ్రామాల్లో అన్ని విధాలుగా ఉపయోగకరంగా ఉండేలా ఉపాధి హామీ పథకం పనులు చేపడుతామని ఏపీఓ శ్రీనివాసరావు తెలిపారు. కృష్ణారెడ్డిపాళెం సచివాలయంలో సోమవారం 2023-24 సంవత్సరానికి సంబంధించి పనుల గుర్తింపు గ్రామసభ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి పనులను గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నలతాటి మహాలక్ష్మమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు యాదగిరి, మనోహర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఈసా మహేంద్ర, టీఏ మధు, ఉపాధి హామీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

పారదర్శక పాలన తెచ్చిన ప్రజాసంకల్ప యాత్ర



కేక్‌కట్ చేసి సంబారాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కేక్‌కట్ చేస్తున్న నాయకులు



కేక్‌కట్ చేసి సంబరాలు చేస్తున్న ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు

- కావలి పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి

కావలి: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరేళ్ల క్రితం ప్రారంభించిన ప్రజా సంకల్పయాత్ర రాష్ట్రంలోని ప్రజల జీవన స్థితిగతులను మార్చేసే పాదర్శక పాలన తెచ్చిందని కావలి పట్టణ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి అన్నారు. ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి సోమవారానికి ఆరేళ్లు అయిన సందర్భంగా పట్టణంలోని ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కార్యాలయంలో పార్టీ నాయకులు కేక్‌కట్ చేసి సంబరాలు నిర్వహించారు. కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఘాట్ నుంచి 2017 నవంబరు 6వ తేదీన వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో పాదయాత్రకు శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ప్రజా సంకల్ప యాత్ర ద్వారా ప్రజల కష్టాలు, కన్నీళ్లు స్వయంగా చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల ముందు నవరత్నాల పేరుతో రూపొందించిన మేనిఫెస్టో ద్వారా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా పథకాలు పొందుపరిచారని వివరించారు. ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత 99 శాతం మేర నెరవేర్చారని చెప్పారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ప్రసాద్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ నాయకులు కనమర్లపూడి వెంకట నారాయణ, కుందుర్తి శ్రీనివాసులు, గంధం ప్రసన్నాంజనేయులు, కుందుర్తి కామయ్య, మండలి కృష్ణారావు, షేక్ షాహుల్ హమీద్, కనపర్తి రాజశేఖర్, గుర్రం వెంకటేశ్వర్లు దేగా రాముయాదవ్, గుడ్లూరు మాల్యాద్రి, వేగూరు చిన్న పుల్లయ్య, అమరా వేదగిరి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, తిరువీధి ప్రసాద్, నాగేశ్వరమ్మ, గంగనగారి యాదగిరి, ఆత్మకూరు రాజేష్, పల్లపు కొండలు, షేక్ ఖమర్‌బాబు, పుత్తూరు నాగాచారి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి బాట 'ప్రజా సంకల్పయాత్ర'

కావలి: రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమ ప్రభుత్వానికి బాట వేసిన ప్రజా సంకల్పయాత్ర ప్రారంభించి సోమవారానికి ఆరేళ్లు అయిందని దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు అన్నారు. ఈ సందర్భంగా దగదర్తిలో ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు కేక్‌కట్ సంబరాలు నిర్వహించారు. ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కఠోర దీక్ష, పట్టుదలతో పాదయాత్ర చేస్తూ రాష్ట్రంలోని కోట్లాది మంది ప్రజలను కలిశారన్నారు. నడిచే దారిలో ప్రజలతో మమేకమై వారి కన్నీళ్లు తుడిచి భరోసా ఇచ్చారని గుర్తు చేశారు. ప్రజా సంకల్పయాత్రలో చూసిన ప్రతి అంశాన్ని తన మేనిఫెస్టో ద్వారా అమలు చేసి దార్శనికుడయ్యారని అన్నారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, కావలి ఎమ్మెల్యేగా రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డిని గెలిపిచడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

మహాసంకల్పంతో ప్రజల జీవితాల్లో వెలుగులు

కలిగిరి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్పయాత్రతో ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి తెలిపారు. ప్రజాసంకల్ప యాత్ర ప్రారంభించి ఆరేళ్లు అయిన సందర్భంగా సోమవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్లు ములకా శ్రీనివాసులురెడ్డి, బొర్రా మస్తాన్‌రెడ్డి, స్థానిక నాయకులు రాధాకృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, మోహన్, మనోహర్, శ్రీను, వేమనారాయణ, ఖాజామెయినుద్దీన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంకల్పయాత్ర సంబరాలు


వరికుంటపాడు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహరెడ్డి ప్రజాసంకల్ప ప్రజాయాత్ర ప్రారంభించి ఆరేళ్లు అయిన సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం మండలంలోని తిమ్మారెడ్డిపల్లిలో సంబరాలు నిర్వహించారు. ఉదయగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ షేక్ ఆలీఅహ్మద్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్‌చేసి పంచి పెట్టారు. పాదయాత్రలో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని హామీలను కూడా అధికారం చేపట్టి నెరవేర్చారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ఎం.తిరుపతినాయుడు, ఎం.శ్రీనివాసులు, జిలానీబాష, జె.శ్రీనివాసులురెడ్డి, బి.కొండమ్మ, యర్రా ఓబయ్య, జి.మల్లికార్జున, సీహెచ్. ఆవులయ్య, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


ఉదయగిరి: రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు గానుగపెంట ఓబుల్‌రెడ్డి అన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నేత హోదాలో చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర ప్రారంభించి ఆరేళ్లు అయిన సందర్భంగా స్థానిక ట్యాంక్‌బండ్ సమీపంలో సోమవారం వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాదయాత్ర చేసి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుని పాదయాత్రలో ఇచ్చిన హామీలు, ఇవ్వని హామీలు కూడా నెరవేర్చి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నాడన్నారు. మేనిఫెస్టోలో పొందుపరచిన పథకాలను 99 శాతం అమలు చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సయ్యద్ గౌస్‌మొహిద్దీన్, కల్లూరు వెంకటేశ్వర్‌రెడ్డి, కొల్లుబోయిన కృష్ణ, వైఎస్సార్‌సీపీ నాయకులు అక్కి భాస్కర్‌రెడ్డి, గానుగపెంట శ్రీనివాసులురెడ్డి, దస్తగిరి అహ్మద్, అశోక్, సుభాని, దారపనేని చెన్నయ్య, బాషా, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ విగ్రహానికి నివాళి


ఆత్మకూరురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర ప్రారంభించి ఆరేళ్లు అయిన సందర్భంగా మండలంలోని నువ్వూరుపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు సోమవారం సంబరాలు నిర్వహించారు. గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామస్తులకు వివరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు గడ్డం విజయ భాస్కర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



కలిగిరిలో వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న కన్వీనరు, తదితరులు



నువ్వూరుపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు

పూడ్చిన మృతదేహానికి పోస్టుమార్టం

జలదంకి: మండలంలోని దాసరి అగ్రహారంలో గత 12 రోజుల క్రితం పూడ్చిపెట్టిన మృతదేహాన్ని బయటకు తీసి పోలీసులు సోమవారం పోస్టుమార్టం నిర్వహించారు. జలదంకి పోలీసుల సమాచారం మేరకు.. దాసరి అగ్రహారానికి చెందిన రౌతు శ్రీహరి, మల్లేశ్వరి కుమారుడు వినయ్‌తో కలిసి బుచ్చిరెడ్డిపాళెంలో నివాసముంటున్నారు. మూడు నెలల క్రితం రౌతు వినయ్ ఆత్మకూరు వద్ద నెల్లూరుపాళెంలోని పిన్నమ్మ ఇంటికి వెళ్లి అక్కడే మెకానిక్ పని నేర్చుకుంటున్నాడు. నెల్లూరుపాళెంలో అతనికి ఇతర మెకానిక్‌తో గొడవ జరగ్గా వినయ్‌ను తీవ్రంగా కొట్టారు. అనంతరం వినయ్ బుచ్చిరెడ్డిపాళెం వచ్చి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో మృతదేహాన్ని కుటుంబ సభ్యులు దాసరి అగ్రహారం గ్రామానికి తీసుకొచ్చి పూడ్చిపెట్టారు. దీంతో వినయ్ తల్లిదండ్రులు తమ కుమారుడు నెల్లూరుపాళెంకు చెందిన మెకానిక్‌లు కొట్టడం వల్లే మనస్థాపం చెంది ఉరేసుకున్నాడని బుచ్చిరెడ్డిపాళెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో బుచ్చిరెడ్డిపాళెం ఎస్సై మహేంద్ర, జలదంకి ఎస్సై ఆదిలక్ష్మి, తహసీల్దార్ రమణారావు సమక్షంలో మృతదేహాన్ని గుంతలో నుంచి బయటకు తీశారు. అనంతరం నెల్లూరుకు చెందిన ఫోరెన్సిక్ ప్రొఫెసర్లు మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.